కర్నూలు । నంద్యాల
వార్త
12 మార్చి , 2024 మంగళవారం పేజీలు 4

## ముస్లింలను కాపాడుకునే బాధ్యత నాది..!

**- బిజెపితో పొత్తు ఉందని ముస్లింలకు ఆందోళన అవసరం లేదు : టీజీ భరత్**



**కర్నూలు న్యూసిటీ, మార్చి 11, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ముస్లింలందరికి తాను అండగా ఉంటానని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టీజీ భరత్ భరోసా ఇచ్చారు. టిడిపి బిజెపితో పొత్తుపెట్టుకునందు వల్ల ముస్లింలకు అనా య్యం జరుగుతుందని కొందరు స్వార్థపరులు చెప్పేమాటలు నమ్మవద్దన్నారు. ముస్లింలను కాపాడుకునే బాధ్యత తాను తీసుకుంటానని టీజీ భరత్ హామి ఇచ్చారు. ప్రజాసేవ చేసే టీజీ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా తనకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఎన్ఆర్సి, సిఎఎల ఏ బిల్లు అయినా రాని కర్నూలులో ఒక్క ముస్లీం కుటుంబానికి అన్యాయం జరిగినా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని టీజీ భరత్ సంచలన వ్యాఖ్యాలు చేశారు. రానున్న ఎన్నికల్లో కర్నూలులో లోకల్ వర్సెస్ నాన్ లోకల్ మధ్య పోటీ జరుగుతుందన్నారు. దశాబ్దాలుగా కర్నూలులో ఉంటూ ప్రజలకు సేవచేస్తున్న తమను గెలిపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కులం చూడకుండా తాము ఎలాంటి వ్యక్తులమో అందరు గుర్తించాలని భరత్ సూచించారు. తాము అన్ని కులాలు, మతాలను సమానంగా చూస్తామని తెలిపారు. తాను తీసుకువచ్చిన 6 గ్యారెంటీలు ఐదేళ్ళలో తప ్పక అమలుచేస్తానని హామి ఇచ్చారు. ఇది చేయని పక్షంలో రాజకీయాలను తప్పుకుంటానన్నారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ మౌలాన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ళ పాలనలో ముస్లీంలకు న్యాయం జరగలేదని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ మౌలాన మండిపడ్డారు. ఎన్నికలకు ముందు జగన్ హామిలు ఇచ్చి గెలిచిన తరువాత వాటిని అమలు చేయలేదన్నారు. కర్నూలు ప్రజలకు టీజీ వెంకటేష్ ఎంతో సేవచేశారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్, జనసేన కర్నూలు ఇంచార్జి అర్షద్, టిడిపి రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ మన్సూ ర్ అలిఖాన్, కార్పొటర్ లతీఫ్, మైనార్టీ కమిటీ నగర అధ్యక్షులు హామిద్, తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు అబ్బాస్, మహిళా అధ్యక్షులు ముంతాజ్, నౌషాద్, ఇబ్రహిం, మెహబూబ్, మెహబూబ్ఖాన్, జుబేర్ అలిఖాన్, గౌస్ మోయినుద్దిన్, గౌస్, అబ్దుల్ రజాక్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్షన్.. టెన్షన్..!

**మాండ్ర వర్సెస్ బైరెడ్డి** 2లో





**నందికొట్కూరుటౌన్, మార్చి 11, ప్రభాతవార్త :** రాజకీయ సంచలనాలకు పెట్టింది పేరు నందికొట్కూరు నియోజకవర్గం. ఏ విషయం లోనైనా ఈ నియోజక వర్గంలో రాజకీయంగా తీసుకునే నిర్ణయా లపై సర్వత్రా ఉత్కంఠత రేపుతూ అడుగు ముందుకు వేయలేని పరిస్థితి. రాజకీయంగా రెండు కుటుంబాల మధ్యనే రాజకీయ రగడ నెలకొని కింది స్థాయి నేతల మధ్య చిచ్చు రేపుతుంది. ప్రస్తుత రాజకీయ సమీకరణల్లో అభ్యర్థుల ఎంపికలో నంద్యాల పార్లమెంట్కుగానీ, నందికొట్కూరు అసెంబ్లీ స్థానానికి గానీ తెలుగుదేశం పార్టీ కొంతమేర వెనుకబడిందని, ఈ విషయంలో వైసీపీ పార్టీ అభ్యర్థుల ఎంపికలో ఒక అడుగు ముందే ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా నంద్యాల పార్లమెంట్ తెదేపా అభ్యర్థి ఎంపిక పీఠముడి నేటికీ వీడడం లేదు. ఎందుకంటే నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి తానే ఎంపీ అభ్యర్థినని బహిరంగంగానే ప్రకటిస్తున్నా కాదు.. కాదు.. రేసులో మేమున్నా మంటూ మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి రంగ ప్రవేశంతో ఒక్కసారిగా ఇక్కడ రాజకీయ వేడి రగిలి సమీకరణలు తారాస్థాయికి చేరుకున్నాయి.

# ఇంతియాజ్కు.. వెన్నుపోటేనా..!?

- గెలిపిస్తామన్న నేతలు సహకరిస్తున్నారా
- కాంగ్రెస్ సీటు కోసం ప్రయత్నిస్తున్న వైసీపీ మైనార్టీ
- కర్ణాటక డిప్యూటీ సీఎం డీకేతో మంతనాలు
- వెనక ఉండి నడిపిస్తున్న వైసిపీ నేత ?
- పోలీస్ కేసులతో కేడర్కు వేధింపులు
- జగన్కు ఇచ్చిన మాట తప్పినట్లేనా..!



**కర్నూలు వైసీపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంతియాజ్కు వెన్నుపోటు తప్పదా..? ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తామని జగన్ వద్ద మాట ఇచ్చిన నాయకుడు మరోక పార్టీలో తన సోదరుడు లాంటి అనుచరున్ని ఎమ్మెల్యే అభ్యర్థిగా దించుతున్నారా..? అంటే వైసిపి మైనార్టీ ఓటు బ్యాంకును చీల్చే కుట్రనా. ఇది ఇంతియాజ్కు చేసే వ్యతిరేకమా లేక సీఎం జగన్కు ఇచ్చిన మాట తప్పడమా అనే చర్చ... కర్నూలు నగరంలో గల్లీ నుంచి కొండారెడ్డి బురుజు వరకు బహిరంగంగా జరుగుతోంది. ఈ రాజకీయాల నేపథ్యంలో వైసిపి మైనార్టీ ఓటు బ్యాంకును వర్గాలుగా చీల్చుతారా లేక క్రాస్ ఓటింగ్ చేయిస్తారా అనే చర్చ ఊపందుకుంది.**

**కర్నూలు, మార్చి 11, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తోంది. అందులో భాగంగా సర్వేలను పరిగణనకు తీసుకొని కొందరు సిట్టింగ్లకు కూడా సీట్లు ఇవ్వడం లేదు. ఇదే క్రమంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం సిట్టింగ్ అభ్యర్థిని కూడా మార్చారు. అదే క్రమంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ను ఎంపిక చేశారు. ఆయన తన పదవికి వాలంటరీ రిటైర్మెంట్ ఇచ్చి రాజకీయాల్లోకి వచ్చారు. కాగా ఆయనను రాజకీయాల్లో దింపే ముందు కర్నూలు నగరానికి చెందిన మేయర్, సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఇతర నాయకులకు పార్టీ అధిష్టానం కీలకమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇంతియాజ్కు సహకరించి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించాలని వైయస్సార్సీపి అధిష్టానం సూచించింది. దీంతో ఇంతియాజ్ కర్నూలు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నారు. ఆయన ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. కాగా ఆయన గెలుపునకు సహకరిస్తామని వైయస్సార్సీపి అధిష్టానం వద్ద హామీ ఇచ్చిన నాయకులలో ఎవరెవరు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారు. ఎవరెవరు నామమాత్రంగా పనిచేస్తున్నారు.

• వివరాలు 2లో

## మార్చి 14న.. సీఎం జగన్ రాక..

**: జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం భూమి పూజ**
**: ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**



**కర్నూలు, మార్చి 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈనెల 14 వ తేదీన కర్నూలుకు వస్తున్నారు. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం భూమి పూజ నిమిత్తం కర్నూలుకు రానున్న సందర్భంగా సభా స్థలి ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. జగన్నాథ గట్టు పై జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి మార్చి 14వ తేదిన ముఖ్యమంత్రి భూమి పూజ చేయనున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ లతో కలిసి హెలిప్యాడ్, వేదిక స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. పైలాన్ అందరికీ స్పష్టంగా కనిపించే విధంగా వేదిక ఏర్పాటు చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## తెలుగు మహిళా కమిటీ ఎన్నిక

**కర్నూలు విద్య, మార్చి 11, ప్రభాతవార్త:** కర్నూలు కార్పొరేషన్ 29వ డివిజన్ తెలుగు మహిళా కమిటీని పాణ్యం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గౌరు చరితారెడ్డి నియమించారు. 29వ డివిజన్ మహిళా అధ్యక్షురాలిగా రాణమ్మ, సెక్రెటరీగా గీతా, వైస్ ప్రసిడెంట్గా భాగ్యలక్ష్మీ, జాయింట్ సెక్రెటరీగా మరి యమ్మ, ట్రెజరర్గా హర్షిత్ ఖాతూన్లను నియమించారు. ఎన్నికైన సభ్యులను డివిజన్ ఇంచార్జీ ఎస్కె శ్రీనివాసరావు అభినందించారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరు రాబోవు ఎన్నికల్లో మరింత కష్టపడి గౌరు చరితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.



## వైసీపీ కౌన్సిలర్, నాయకులు టిడిపిలో చేరిక..

**ఆళ్లగడ్డ, మార్చి 11, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని పడకండ్ల 2వ వార్డు కౌన్సిలర్ బద్రి సుధామణి, వైసీపీ నాయకులు బద్రి సుధాకర్రెడ్డి సోమవారం మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి భూమా అఖీల ప్రియ పార్టీ కండువావేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులకు, కౌన్సిలర్లకు, ఎంపీటిసిలకు, వైస్ ప్రసిడెంట్లకు స్వాతంత్ర్యం లేక ఎంతో మంది స్వచ్ఛదంగా వైసీపీని వీడి టిడిపిపై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి భూమా కుటుంబంతోనే సాధ్యమని ప్రజలు విశ్వసించారని వారి విశ్వాసాన్ని పోగొట్టుకోకుండా పార్టీలో చేరినవారికి అండగాఉంటూ టిడిపి అధికారంలోకి రాగానే ఆళ్లగడ్డ అభివృద్ధి చేసి చూపిస్తామని ఆమె తెలిపారు. అనంతరం బద్రి సుధాకరరెడ్డి మాట్లాడుతూ మేం కౌన్సిలర్లం అయిన కూడ వైసీపీలో మాకు స్వేచ్ఛా లేదని పేరుకుమాత్రమే ఉన్నామని అందుకే పార్టీని వీడి టిడిపి మీద నమ్మకంతో భూమా అఖీల ప్రియను బలపరుస్తున్నామని ఆయన తెలిపారు. యువ నాయకులు భార్గవ్రాం, మాజీ కాటం బోర్డు చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్కు వేళాయే!..

- పవిత్ర పుణ్యమాసం.. దయాగుణ సందేశం..
- నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు...
- ముస్తాబైన మసీదులు..

**"ఇస్లామిక్ సంస్కృతి ప్రకారం లూనార్ క్యాలెండర్లో రంజాన్ మాసంగా పరిగణించే తొమ్మిదవ నెలను అత్యంత వైభవంగా, భక్తి శ్రద్దలతో ముస్లింలు జరుపుకుంటారు.. ఈ పవిత్ర మాసం మొత్తం కఠినమైన ఉపవాస దీక్షలు క్రమం తప్పకుండా ప్రార్థనలు, దాన ధర్మాలు చేస్తారు..అంతటి ప్రాశస్త్యం ఉన్న రంజాన్ ఉపవాస దీక్షలు నేటి నుండి ప్రారంభమయ్యాయి"..**

• వివరాలు 2లో

**కోసిగి, మార్చి 11, ప్రభాతవార్త :** "ఇస్లాం మతంలో అత్యంత పవిత్ర పుణ్యమాసం రంజాన్.. ఈ ఏడాది మార్చి 12వ తేది మంగళవారం నుండి ఉపవాస దీక్షలు ఆరంభం కానున్నాయి.. నెల రోజుల పాటు కఠోర ఉపవాసం ఆచరించే ముస్లింలు సర్వం సిద్ధం చేసుకున్నారు.. జిల్లాలోని పలు ప్రాంతాల్లో నెలవైన మసీదుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.. మసీదుల్లో సామూహిక ప్రార్థనలు, రాత్రివేళ తరావి నమాజ్లు నిర్వహించనున్నారు.. దైవ ప్రార్థనలు చేసిన ముస్లింలు మసీదుల్లో నమాజ్, ఇఫ్తార్ ఆచరించనున్నారు"..

**రంజాన్ అంటే:** ఆధ్యాత్మికత, సేవాభావం.. దయాగుణం పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల లక్ష్యమని పవిత్ర ఖురాన్ చెబుతోంది.. రంజాన్ అనేది ఒక మాసం పేరు.. ఉర్దూలో రంజ్ అనగా దహించేది, ఆన్ అంటే నెల అని అర్థం.. మనుషుల పాపాలన్నీ ఉపవాసాలతో, దాన, ధర్మాలతో దహిస్తాయి.. కనుక రంజాన్ అనే పేరు వచ్చిందని ముస్లిం పెద్దలు తెలుపుతున్నారు.. ముఖ్యంగా ఈ మాసంలోనే పవిత్ర గ్రంథం ఖురాన్ ఆవిర్భావించిందని, అందువలన రంజాన్ మాసంలో ఖురాన్ పఠిస్తే మరింత పుణ్యం చేకూరుతుందని మత మౌజాన్లు చెబుతారు..

కఠోర ఉపవాసాలు:- ముస్లింలు చంద్రమానాన్ని అనుసరించే ఇస్లామియా కేలండర్ తొమ్మిదవ నెల రంజాన్..ఈ రంజాన్ మాసంలో ముస్లింలు సూర్యోదయం(సహర్) నుంచి సూర్యాస్తమయం(ఇఫ్తార్) వరకు ఉపవాసం ఉంటారు.. ఈ ఉపవాస దీక్షలు నెలరోజుల పాటు కొనసాగుతుంది.. ఈ మాసంలో ముస్లింలు ఉపవాసాలు చేస్తూ ప్రార్థనలు చేస్తుంటారు.. ఇస్లాం నమ్మకం ప్రకారం ఈ నెలలో నరకం గేట్లు మూసివేయబడి, స్వర్గం గేట్లు తెరుచుకునే ఉంటాయి.. ఈ నెలరోజుల్లో పేదలకు సాయం చేయాలని చెబుతుంటారు.. 30 రోజుల పాటు కొనసాగే ఈ ఉపావాసాలను మూడు భాగాలుగా విభజించారు.. మొదటి పది రోజులు 'రెహమత్' అని తరువాత పది రోజులను 'ఫిరత్'(పాప విమోచన) అని మూడో పది రోజుల్లో దీక్ష చేయడం వల్ల నరకం నుంచి విముక్తి లభిస్తుందని ఖురాన్ చెబుతుందని తెలుపుతున్నారు.. ఈ నెలంతా ముస్లింలు రోజా చేపట్టి అనంతరం రంజాన్ పండుగ చేసుకుంటారు.. ప్రతి ముస్లిం నెలంతా కఠోర దీక్షతో ఉపవాసముంటారు.. ఇందులో భాగంగా నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉండేందుకు

# రైలు ఢీకొని ఇద్దరు కార్మికులు మృతి..ఒకరికి తీవ్ర గాయాలు..

- ప్రమాదానికి రైల్వే అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటున్న మృతు బంధువులు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆర్పిఎఫ్ డిఎస్పి మురళీకృష్ణ
- మృతుల బంధువులను ఓదార్చిన వైసిపి నాయకులు టిడిపి నాయకులు





**తుగ్గలి,మార్చి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల కిష్టన్న(64),ఏకాసి ఓబులేసు(42)లు గుంతకల్లు వైపు నుండి డోన్కు వెళ్తున్న (07822 నంబరు) రైలు ఢీకొని దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని మద్దికెర,తుగ్గలి రైల్వేస్టేషన్ల మద య 341-22కి.మీ వద్ద రాంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ప్రైవేటు రైల్వే కార్మికులు రైల్వే లైను మరమత్తు పనులు చేస్తున్నారు. అయితే ఒకే సమయంలో ఒక లైన్లో తుగ్గలి నుండి మద్దికెరకు గూడ్స్ రైలు,మరొక లైన్లో మద్దికెర నుంచి తుగ్గలికి డెమో రైలు ఒకే సమయంలో రావడం జరిగింది. అయితే రైళ్ల శబ్దానికి రైల్వే లైన్ మరమత్తు పనుల్లో నిమగ్నమైన ప్రైవేటు కార్మికులను డెమో రైలు ఢీకొనడంతో రాంపల్లి గ్రామానికి చెందిన ప్రైవేటు కార్మికులు గుజ్జుల కిష్టన్న,ఏకాశి ఓబులేసులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కొప్పు కాశీ అనే వ్యక్తికి తీవ్ర గాయలయ్యాయి. రైలు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మృతుల బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని రైల్వే లైన్ల మధ్య జీవులుగా పడి ఉన్న మృతదేహాలను చూసి బోరున విలపించారు. రైల్వేలైన్ మరమత్తు పనులు చేసే సమయంలో రైల్వే పనులను పరిశీలిస్తూ ప్రైవేటు కార్మికులకు తగు జాగ్రత్తలను చెప్పవలసిన రైల్వే అధికారులు కానీ సిబ్బంది కానీ ఆ ప్రాంతంలో లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. రైలు శబ్దాలను గమనించక లైను మరమత్తు పనిలో ఉన్న ఇద్దరు ప్రైవేటు కార్మికులను రైలు ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతిచెందారని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. మృతిచెందిన గుజ్జుల కిష్టన్నకు ఇటీవల భార్య మృతిచెందారు. ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. అలాగే మృతిచెందిన ఏకాశి ఓబులేసుకు భార్య లక్ష్మీదేవి,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు వున్నారు. మృతిచెందిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.30లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని ప్రమాదానికి భాద్యులైన రైల్వే అధికారులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మృతుల బంధువులు కోరుతున్నారు. ఈ సంఘటన తెలుసుకున్న స్థానిక వైసిపి నాయకుడు రాంపల్లి నాగభూషణం రెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు రాంపల్లి తిరుపాల్ నాయుడులు ఘటన స్థలానికి చేరుకుని మృతుల బంధువులను ఓదార్చారు. అలాగే ఘటన స్థలాన్ని రైల్వే ఆర్పిఎఫ్ డిఎస్పీ మురళీకృష్ణ,సిఐ,ఎస్ఐలు పరిశీలించి జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## నేడు ప్రధానమంత్రిచే నంద్యాల రైల్వే పనులు వర్చువల్గా ప్రారంభం

**- 85 వేల కోట్ల ప్రాజెక్టు పనులు జాతికి అంకితం**

**నంద్యాల విద్య, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైల్వేల మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి రైల్వేమంత్రిత్వ శాఖ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీచే నేడు జాతికి అంకితం చేయనున్నట్లు రైల్వే అధికారులు ఎఎంవి ప్రసాద్, రైల్వే స్టేషన్ మేనేజర్ వెంకటాద్రి దొరస్వామిలు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీచే రూ.85 వేల కోట్ల విలువ చేసే వివిధ రైల్వేప్రాజెక్టులను మంగళవారం విడియోకాన్ఫరెన్స్ ద్వారా జాతికి అంకితం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్లో 9,138 కోట్ల రూపాయల రైల్వేకేటాయింపులు చేయడం జరిగిందన్నారు. నంద్యాల, నర్సారావుపేట, గిద్దలూరు, కంభంతో పాటు పలు ప్లాట్ఫారంల అభివృద్ధికి డబ్లింగ్ పనులకు, రైల్వేకోచ్ రెస్టారెంట్లకు జాతికి అంకితం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్లో 133 స్టేషన్లను వన్ప్రాడక్టు యూనిట్లగాను 7 గుడ్షెడ్ల నిర్మాణంలోను, 1 ప్రధానమంత్రి జన ఔషదికేంద్రంను, రెండు రైల్వేకోచ్ రెస్టారెంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం 8 గంటలకు జరిగే ఈకార్యక్రమాని జయప్రదం చేయాలని అధికారులు కోరారు.



## మైనార్టీలకు ద్రోహం చేసిన చంద్రబాబు

**- ఎమ్మార్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా**



**కర్నూలుకలెక్టరేట్, మార్చి11,ప్రభాతవార్త:** ఎన్డీయేతో టీడీపీ పొత్తు పెట్టుకోవడం పై రాష్ట్ర ముస్లిం మైనార్టీలకు టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్ర ద్రోహం చేశారని దీనికి జవాబు చెప్పాల్సి న అవసరం చంద్రబాబుకు ఉందని ముస్లిం మైనార్టీ రైట్స్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా డిమాండ్ చేశారు.నగరంలో తన కారా ్యలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షేక్ మహబూ బ్ బాషా మాట్లాడుతూ టీడీపీతో పొత్తు పెట్టుకోవడం వల్ల ముస్లిం మైనార్టీలకు అమలవుతున్న 4శాతం రిజర్వేషన్ పై వక్ఫ్బోర్డు ఆస్తుల పరిరక్షణ పై ఎటువంటి నిబంధన లేకుండా దుల్హన్ పథకం అమలు పై తదితర ముస్లిం హక్కుల పై చంద్రబాబు చెప్పాల్సి న అవసరం ఉందని తన పార్టీ ..

2లో

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులే మూలం

**- ఇంటర్నల్ తారురోడ్డు నిర్మాణానికి భూమి నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, మార్చి11,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని జంబులదిన్నె గ్రామం నుంచి చెరువుపల్లె గ్రామం వరకు రూ.18.50కోట్లతో పంచాయతీరాజ్ నిధులతో ఇంటర్నల్ తారు రోడ్డు నిర్మాణానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డిలు సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రహదారులకు అత్యధిక నిధులు కేటాయించడం జరిగిందని అందులో భాగంగానే బనగానపల్లె అవుకుమెట్ట నుంచి ఆకుమల్ల గ్రామానికి రూ.18కోట్లతో తారురోడ్డు నిర్మాణం చేపట్టి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రారం భోత్సవం చేయడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా రూ.18.50కోట్లతో జంబులదిన్నె నుంచి చెన్నంపల్లె వయా వేములపాడు, అన్నవరం, నిచ్చెనమెట్ల,చిన్నకొట్టాల మీదుగా చెన్నంపల్లె గ్రామం వరకు ఇంటర్నల్ తారురోడ్డు నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించడం జరిగిందన్నారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డిని మళ్లీ మనం ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చెప్పారు.గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే రహదారులు ప్రధాన కారణమన్నారు.2024ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్రెడ్డిని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తమ్మడపల్లె సర్పంచ్ యెన్నం వెంకట్రామిరెడ్డి,ఉమ్మడి జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్రెడ్డి,మధు, శ్రీను,శ్రీనివాసరెడ్డి,బాల ఓబన్న, బాల మద్ది, తిమ్మయ్య,మాజీ సర్పంచ్ గోపాల్, బాలరాజు,జంబులదిన్నె గ్రామ వైసీపీ నాయకులు మద్దిలేటిరెడ్డి, గోపాల్రెడ్డి, ముని భాస్కర్రెడ్డి, నాయుడు, ఆదిపెద్దయ్య, మద్దిలేటి, పుల్లయ్య, కృష్ణుడు,భూపాల్,వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంతియాజ్‌కు వెన్నుపోటేనా..?

**(మొదటి పేజీ తరువాయి ) :**
ఇంకెవరు ఆయన ఓటమి కాంక్షిస్తూ పార్టీ క్యాడర్‌ను చీల్చే ప్రయత్నం చేస్తున్నారు. అనే విషయాలు ప్రస్తుతం చర్చనీయాంశాలయ్యాయి. ప్రధానంగా ఇంతియాజ్‌కు మైనార్టీ ఓటు బ్యాంక్ కీలకం. అందునా వైఎస్ఆర్సిపి పార్టీతో గత ఐదేళ్లుగా ఉన్న మైనార్టీ ఓటర్లు ఆయనకు ఖచ్చితంగా ఓటు వేస్తారని అంచనాలు ఉన్నాయి. అయితే ఈ మధ్యకాలంలో సదరు వైయస్సార్సిపి మైనారిటీ విభాగంలో కీలకంగా పనిచేసిన ద్వితీయశ్రేణి నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం కాంగ్రెస్ పార్టీతో చర్చలు జరపడం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో ఆయన మంతనాలు సాగిస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు వచ్చాయి. అయితే సదరు ద్వితీయశ్రేణి నాయకుడు తెరపైన బొమ్మ మాత్రమేనని... వెనక ఉండి ఆడించేది.. నడిపించేది.. ప్రథమ శ్రేణి నాయకుడేనిని చర్చ జరుగుతోంది. ఇంతియాజ్‌కు సహకరించి గెలిపిస్తానని సీఎం జగన్‌కు చెప్పిన నేపథ్యంలో ఈ విషయం వివాదాస్పదంగా మారింది. వైఎస్సార్సీపీలో ద్వితీయశ్రేణిగా పనిచేసి మైనార్టీ విభాగంలో మంచి సంబంధాలున్న వ్యక్తి కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంపై మైనార్టీ నాయకులు సైతం విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా కూడా ఇంతియాజ్‌ను ఓడించేందుకు జరుగుతున్న కుట్ర అని కొందరు మైనార్టీ నాయకులు అంటున్నారు.

వైఎస్సార్సీపీకి చెందిన కార్పొరేటర్లు చాలామంది ఇంతియాజ్‌కు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. సదరు కార్పొరేటర్లకు ఇంతకాలం హెడ్ గా వ్యవహరించిన నాయకుడు వారిని ఇంతియాజ్ వైపు మళ్లించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక ఇంతకాలం వైయస్సార్సీపి పార్టీ మైనార్టీ విభాగంలో కీలకంగా వ్యవహరించిన కొందరు నాయకులు ప్రస్తుతానికి సైలెంట్‌గా ఉన్నారు. వారందరినీ ఇంతియాజ్‌కు కలపడంలో జాప్యం జరుగుతుంది. ఇదిలా ఉండగా వైయస్సార్సీపి క్యాడర్‌ను సైతం చిన్నాభిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు చర్చ జరుగుతుంది. గత వారంలో వైఎస్సార్సీపీ మహిళా విభాగానికి చెందిన జమీలపై కర్నూలు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో 420 సెక్షన్‌పై ఫిర్యాదు అందింది. 420 కేసుకు నలుగురు పోలీసులు ఆమె ఇంటికి వెళ్లి బెదిరించినట్లు ఆమె చెబుతున్నారు. దాంతో ఆ మహిళా నేత నాయకురాలు అసంతృప్తితో ఉన్నారు. తాజాగా గడ్డ వీధికి చెందిన నలుగురు యువ కార్యకర్తలపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు వారి ఇళ్లకు వెళ్లారు. ఇళ్లలోని వారిని బెదిరించారని చెబుతున్నారు. దీంతో వారు కూడా ఇంతకాలం వైసీపీలో ఉన్న తమను సైతం వేధించడంలో అర్థం ఏంటని వాపోతున్నారు. ఈ విషయంపై తాజా ఇన్చార్జ ఇంతియాజ్‌ను సంప్రదించే యోచనలో ఉన్నారు. అయితే అప్పుడే తాజా ఇన్చార్జితో కలుస్తున్నారా అని మరో విధంగా హెచ్చరికలు జారీ అయినట్లు కొందరు చెప్పుకుంటున్నారు. ఇంతియాజ్ అసెంబ్లీ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత 16వ వార్డులో టీ బ్రేక్ అనే ఒక కార్యక్రమం నిర్వహించారు. 16వ వార్డులో ఉన్న స్థానిక కేడర్ కూడా ఆ కార్యక్రమానికి హాజరు కాలేదు. విషయం ఏంటి అని వారిని అడగగా మా నాయకుడి నుంచి మాకు ఎలాంటి సమాచారం లేదు కావున మేము ఆ కార్యక్రమానికి హాజరు కాలేదని చెప్తున్నారు. వైసిపి అసెంబ్లీ ఇంచార్జ్ నిర్వహించిన కార్యక్రమానికి కూడా అక్కడి వైసిపి కార్యకర్తలను హాజరు కాకుండా చూడటమంటే అది ఆయనకిస్తున్న సపోర్టా... లేక వ్యతిరేకత అనే డైలమా కేడర్‌లో ప్రారంభమైంది. ఏది ఏమైనా వైఎస్ఆర్సిపి పార్టీ కర్నూలు అసెంబ్లీ బరిలో గెలుస్తుందా లేదా అనే విషయం పక్కన పెడితే... సీఎం జగన్‌కు మాట ఇచ్చిన నాయకులు... ఆ మాట మీద నిలబడి ఇంతిబాజ్‌కు సహకరిస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

## టెన్షన్.. టెన్షన్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎందుకంటే ఈ రేసులో బైరెడ్డి రాజశేఖరరెడ్డి బరిలో ఉండకుండా తన కూతురు బైరెడ్డి శబరిని ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దించడంతో రాజకీయ హైటెన్షన్ తారాస్థాయికి చేరుకుంది. నేనే ఎంపీ అభ్యర్థినంటూ మాండ్ర శివానందరెడ్డి పలుమార్లు ప్రకటిస్తున్నా వదంతులను నిజాలు చేస్తున్నట్లుగా టీడీపీ అధిష్ఠానం కూడా ఇటీవల బైరెడ్డి శబరి పేరుతో టిడిపి అధిష్ఠానం ఫోన్ సర్వే నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ విషయంలో టిడిపి అధిష్ఠానం కూడా ఊగిసలాట ధోరణి ప్రదర్శిస్తుండడాన్ని నాయకులు, ప్రజలు అర్థం చేసుకోలేక నంద్యాల ఎంపీ తెదేపా అభ్యర్థి విషయంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని, ఈ గందరగోళానికి ఎపుడు తెర పడుతుందోనని అధిష్ఠాన నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో మాండ్ర శివానందరెడ్డికి మద్దతు ఇచ్చిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఈ ఎన్నికల్లో ఎంపీ టికెట్ కోసం నువ్వా నేనా అంటూ పావులు కదుపుతుండడం విశేషం. ఎన్‌డిఏ కూటమిలో తెదేపా చేరడం, పొత్తుల్లో భాగంగా తెదేపా సంచలన నిర్ణయం తీసుకుని బైరెడ్డి శబరి పేరును ప్రకటిస్తే వైసీపీ నుంచి నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని రంగంలోకి దించే అవకాశం లేకపోలేదనే చర్చ కూడా నియోజకవర్గంలో చక్కర్లు కొడుతుంది. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి వైసీపీ అభ్యర్థుల ఎంపిక, మార్పులు, చేర్పుల విషయంలో ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకున్నారని, దేనినీ కొట్టి పారవేయలేని పరిస్థితి నెలకొందని, ఇలాంటి పరిస్థితిలో తలెత్తే సంకటస్థాయిలో రాజకీయాలు హీటెక్కుతున్నాయి. ఇదిలా ఉండగా టీడీపీ నాయకులు మాత్రం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మాండ్ర శివానందరెడ్డికే ఎంపీ టికెట్ ఇస్తారని బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో పార్టీ ఓడిపోయినప్పటికీ నందికొట్కూరు నియోజకవర్గంలో మాండ్ర శివానందరెడ్డి పార్టీకి, క్యాడర్‌కు అండగా నిలిచారని, పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాల్లో పాల్గొన్నారని, కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచిన మాండ్ర శివానందరెడ్డికే టికెట్ ఇవ్వడమే న్యాయమని అంటున్నారు. రాజకీయ ప్రాబల్యం కోసం ఇతర పార్టీల్లో కొనసాగుతూ, పార్టీ క్యాడర్‌ను గాలికొదిలేసి, ఒక్క రోజు కూడా తెదేపా జెండా మోయని వారికి నంద్యాల ఎంపీ టికెట్ తెదేపా అధిష్ఠానం కేటాయించదని, ఇంతకాలం పార్టీ కోసం పని చేసిన మాండ్రకే టికెట్ దక్కుతుందని తెలుగుదేశం నాయకులు, మాండ్ర శివానందరెడ్డి వర్గం నియోజకవర్గంలో గట్టిగా ప్రచారం నిర్వహిస్తుంది. ఏదేమైనప్పటికీ త్వరలో పార్టీ అధిష్ఠానం నోరు విప్పితే గానీ నందికొట్కూరు నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెర పడనుంది.

## రంజాన్‌కు వేళాయే!..

**(మొదటి పేజీ తరువాయి ) :** మిస్వాక్ (ఓ రకం చెట్టు బెరడు)తో పళ్లు శుభ్రపరుచుకుంటారు.. రోజంతా అల్లాహ్ నామాన్ని జపించేందుకు తస్బీ(జపమాల) ఈ నెలలో మరింత ఎక్కువగా వినియోగిస్తారు.. ఉపవాస సమయంలో ఎలాంటి పరిస్థితుల్లో కూడా చెడు మాటలు పలకకూడదు.. చెడు మాటలను వినకూడదు.. ఉపవాసం చేసేవారి దృష్టి మొత్తం ఆ భగవంతుడిపై ఉంచాల్సి ఉంటుంది..

**ఆరోగ్యకర జీవన విధానం:**
ఉపవాసం చేసేవారు తమ శరీర భాగాలను చెడు పనుల నుంచి దూరంగా ఉంచుకుంటారు.. అక్రమంగా సంపాదించి ఆ డబ్బుతో ఇఫ్తార్ విందు ఇవ్వకూడదనే కఠిన నియమం ఉంది. అబద్ధాలు చెప్పడం, చాడీలు చెప్పడం, అనవసర కబుర్లతో కాలయాపన, నోటి దురుసు లాంటివి, ఉపవాస స్ఫూర్తికి విరుద్ధమని ఖురాన్‌లో ఉందని పెద్దలు తెలుపుతున్నారు.. పరోక్ష నిందలకు ఉపవాసం భంగం అవుతుంది.. ఉపవాసం చేసేవారు..చేసే ఉపవాసానికి ఫలితం అందుతుందో లేదో అనే ఆందోళన ఉండడం వల్ల రోజు ఉపవాస వ్రతాన్ని చక్కగా నిర్వర్తించేలా చేస్తాయట.. ఉదయం సూర్యోదయం కన్నా ముందే ఏదైనా తినాలి.. ఆ తర్వాత సూర్యుడు ఉన్న సమయంలో నోటిలో వచ్చే లాలాజలం కూడా మింగకూడదు.. అంత పవిత్రంగా ఉండడంతో అల్లా తమను కరుణిస్తారని భావిస్తారు.. తెల్లవారుజామున లేచి వారు పాపాలను తీసుకోకుండా, ఐదుపూటలు నమాజ్ ఆచరించడం ఇలా ఆరోగ్యకర జీవన శైలి అలవడుతుంది..

**దైవానుగ్రహానికి దానాలు:**
ఈ నెల రోజుల్లో చేసే దానాలను రెండు రకాలుగా విభజించారు..
1.జకత్ : ఎవరి ఇంట్లోనైతే ఏడున్నర తులాల బంగారం, 50 తులాల వెండి ఉంటుందో వారు వాటి ధరను బట్టి అందులో నూటికి రెండున్నర రూపాయల వంతున దానం చేయాల్సి ఉంటుంది.. పైన చెప్పిన బంగారం వెండి కంటే తక్కువ ఉండే ఈ తరహా దానం చేయక్కరలేదు.. దానం చేసే వారు వస్త్ర, ధన రూపాల్లో దానం చేయవచ్చు..
2.ఫిత్రా: మానవుడిగా పుట్టినందుకు ప్రతి ముస్లిం సోదరుడు రెండున్నర కిలోల బియ్యం లేదా గోధుమలు తమ కుటుంబ సభ్యుల పేరిట దానం చేయాలి..ధనికుడు పవిత్రుడు అయ్యేందుకు ఏడాదికి ఒకసారి అతని సంపదనుంచి రెండున్నర శాతం చొప్పున పేదలకు దానంగా అందించాలి..ఇలా చేస్తే పుణ్యం వస్తుందని, పేదలకు సాయం చేయాలని ఖురాన్ ప్రబోధిస్తోంది..

**నమాజ్‌కు ఏర్పాట్లు:** రోజూ ప్రతి ముస్లిం సోదరుడు తప్పకుండా ఐదు సార్లు నమాజ్ చేయాల్సి ఉంటుంది.. ఇందులో భాగంగా ఫజర్(తెల్లవారుజామున), జోహార్ (మధ్యాహ్నం), అసర్(సాయంత్రం), మగ్రిబ్(సంధ్యవేళ), ఇషా(రాత్రి) వేళల్లో ఇలా ఐదు సార్లు నమాజ్ చేస్తారు.. ఇక రాత్రి తరావి నమాజ్ ఈ నెలలోనే ప్రత్యేకం.. రంజాన్ మాసంలో మసీదుల్లోనే ఎక్కువగా నమాజ్ చేస్తారు.. రోజు రాత్రి 9 నుంచి 10.30 గంటల వరకు ఖురాన్‌ను మత పెద్దలు చదివి నమాజ్‌కు వచ్చిన వారితో చెప్పిస్తారు.. దీన్ని తరావి అంటారు..

## మైనార్టీలకు ద్రోహం చేసిన చంద్రబాబు

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఆయన తెలిపారు.ముస్లిం హక్కుల సాధన కోసం కర్నూలు,ఆదోని,నంద్యాల పట్టణాల్లో ముస్లిం మైనార్టీల గర్జన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తమ డిమాండ్లల్లో కొన్నింటిని స్థానిక టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్ నెరవేరుస్తామని మాట ఇచ్చారని అలాగే మరికొందరు నేతలు స్పందిస్తున్నారని అయితే బీజేపీతో పొత్తు పెట్టుకోవడం నేపథ్యంలో మైనార్టీలు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.రాష్ట్ర పార్టీ అధినేతలు ముస్లిం మైనార్టీల ఆస్తుల రక్షణ హక్కుల అమలుకు చట్టబద్ధత కల్పిస్తామని తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక ఎన్నికల బరిలో ఆయా పార్టీల తరుపున పోటీలో దిగుతున్న ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థులు కాకుండా టీడీపీ,వైసీపీ తదితర రాష్ట్ర పార్టీ అధినేతలు ముస్లిం మైనార్టీల పై తీసుకునే సంక్షేమ పథకాల గురించి తెలపాలని కోరారు.ముస్లిం మైనార్టీలకు భరోసా కల్పించాలని కేవలం ఓటుబ్యాంకుగా కాకుండా ముస్లిం మైనార్టీలను ఎన్నికల వరకు ఉపయోగించుకుని తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి రాజకీయ పార్టీల నేతలు సిద్ధమవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తూ పాలకులను ప్రశ్నిస్తుంటామని తెలిపారు.ఈ సమావేశంలో ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెరూరల్,మార్చి11,ప్రభాతవార్త:**
ప్రమాదంలో గాయపడిన బాధితుడికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి మరోసారి తమ దాతృత్వ స్వభావాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి చాటుకున్నారు..వివరాల మేరకు బనగానపల్లె పట్టణం ఈద్గానగర్‌కు చెందిన షేక్ చాంద్‌బాషా కుమారుడు షేక్ మదార్ ప్రమాదవశాత్తూ బిల్డింగ్ పై నుంచి కిందపడ్డారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం షేక్ చాంద్‌బాషా నివాసానికి చేరుకుని షేక్ మదార్‌ను పరామర్శించి ప్రమాదం ఎలా జరిగిందని తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఇందులో భాగంగానే నిస్సయస్థితిలో ఉన్న చాంద్‌బాషా ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తమ సొంత నిధులు లక్ష రూపాయలు అందించి తమ ఉదారస్వభావాన్ని చాటుకున్నారు.ఈ ఆర్థిక సహాయం అందించి తమకు బాసటగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డికి షేక్ చాంద్‌బాషా కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,తేదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు అసెంబ్లీ, లోక్ సభ సభ్యులను ప్రకటించిన ఎస్‌డిపిఐ

**కర్నూలు న్యూసిటి, మార్చి 11, ప్రభాతవార్త:** నగరంలోని వేడుకల భవనంలో ఎస్‌డిపిఐ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ అబ్దుల్ సత్తార్ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థిగా షేక్ ఖలీల్ అహమ్మద్‌ను, కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా షేక్ జహీంగీర్ అహ్మద్‌ను ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌డిపిఐ దేశవ్యాప్తంగా అందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించేందుకు కృషిచేస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు హాఫిజ్ అత్తావుల్లా ఖాన్ మాట్లాడుతూ బిజెపి ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడి ఎస్‌డిపిఐ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించి బానసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌డిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచి జరిగివుంటేనే వైఎస్సార్‌సీపీ వెంట నడవండి

: చెక్కును విడుదల చేస్తున్న గంగుల

**ఆళగడ్డ, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిలన్ని అమలుచేసి రాష్ట్ర అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు అందించి నేడు మీకు మంచి జరిగివుంటేనే వైఎస్సార్‌సీపీ వెంట నడవండి అంటున్న వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కారా ్యలయ అవరణలో నాల్గవ విడత వైఎస్సార్ చేయూత చెక్కును విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవారికి వైసీపీ ప్రభుత్వంలో లబ్దిచేకూరిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన సమయానికి అక్కాచెల్లెమ్మలకు వైయస్ఆర్ అసరా, చేయూత అందించడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ పట్టణం,మండల పరిధిలోని 4 వేల మందికి రూ.7 కోట్లు నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అందించలేని విధంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం అన్నివిధాల రాష్ట్ర ప్రజలకు మంచిచేశారన్నారు. టిడిపి నాయకులు ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని అపద్దపు హామిలతో రాష్ట్రప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. గతంలో 600 పైచిలుకు హామిలను టిడిపి ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క హామి కూడ అమలు చేయలేదన్నారు. టిడిపికి ఓటువేస్తే అభివృద్ధి నిరోధకులు అవుతామని ఇచ్చిన హామిలు అన్ని అమలుచేసిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, ఎంపీడిఓ వెంకటరమణారెడ్డి, వైసీపీ నాయకులు విజయపాల డేయిరీ చైర్మన్ ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, వైసీపీ నాయకులు మహిళా నాయకురాళ్లు, చేయూత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డులో జంబోషెడ్డు ప్రారంభం...

– ఎమ్మెల్యే కాటసాని

**కర్నూలు అర్బన్, మార్చి 11, ప్రభాతవార్త:** కర్నూలు మార్కెట్ వ్యవసాయ యార్డు నందు రూ.6 లక్షల వ్యవయంతో నిరి ్మంచిన గాల్వాల్యూమ్ పై కప్పు షెడ్డును పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డిచే ప్రారంభించడం జరిగింది. అనంతరం యార్డు నందు నూతనంగా అధునీకరించిన టెండర్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం కాటదారులకు రెండు జతల యూనిఫాం పంపిణి చేశారు. చాల రోజులుగా రైతులు, వినియోగదారులు ఎదురుచుస్తున్నది ప్రారంభం కావడంతో రైతులు, వినయోగదారులు హార్షం వ్యక్తం చేశారు. ఈజంబో షెడ్డు కారణంగా అటు ఎండ, వేడిమిని ఇటువర్షాభావాన్ని నుండి ఉపశమనం పొందనిక రైతులకు, వినియోగదారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు శ్రీశ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు భీమేశ్వర్‌రెడ్డి, కెడిసిసి బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెదేపాలో చేరిన దళిత కుటుంబాలు

**నంద్యాల, 11 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాల మండలంలోని చాపిరేవుల గ్రామంలో వైసీపీకి చెందిన 80దళిత కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరారు. మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎండీ.ఫరూక్, రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఫరూక్, తులసిరెడ్డిలు మాట్లాడుతూ వైసీపీ పార్టీలో దళితులు దగా పడ్డారని తెదేపాతోనే వారికి న్యాయం జరుగుతుందని భావించి పార్టీలో చేరానన్నారు. తెదేపాలోకి వలసలతో రాబోయే రోజుల్లో వైసీపీ ఖాళీ అవుతుందని, అధికారంలో ఉన్న పార్టీలో ఉండాలని భావిస్తారని కాని చాపిరేవుల గ్రామంలో 80 దళిత కుటుంబాలు వైసీపీ పాలనపై విసుగు చెంది పార్టీలో చేరుతున్నారన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే దళితులకు న్యాయం చేస్తామని, వారి సమస్యలని ్నంటిని పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు విశ్వనాధరెడ్డి, ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప, నాయకులు చింతల సుబ్బరాయుడు, ప్రభాకర్‌రెడ్డి, జి.పుల్లారెడ్డి, జి.మధసూదన్‌రెడ్డి, జనసేన నాయకులు అభిషేక్, చందు తదితరులు పాల్గొన్నారు.

## మనవార్డు - మన బాధ్యత

**కర్నూలు మున్సిపల్, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో జగనన్న ఆరోగ్య సురక్ష కంటి వెలుగు పథకంలో భాగంగా కర్నూలు శాసన సభ్యులు ఎం ఎ హాఫీజ్ ఖాన్, మేయర్ బి వై రామయ్య సారథ్యంలో కర్నూలు నగరం 1వ వార్డు కార్పొరేటర్ పి షాంషావలి అధ్వర్యంలో వార్డులో కంటిచూపుతో బాధపడుతున్న దాదాపు 98 మందిని పరీక్షించి ప్రభుత్వం ద్వారా ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సీనియర్ కార్పొరేటర్ శ్రీరాములు, సచివాలయ ఎఎన్ఎం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడెక్స్ కంపెనీతో ఒప్పందాన్ని రద్దు చేయాలి

**ఆదోనిలీగల్, మార్చి11, ప్రభాతవార్త;** ఎడెక్స్ కంపెనీతో ఒప్పందాన్ని రద్దు చేయాలని పీడీఎస్ఓ ఆధ్వర్యంలో భీమాస్ సర్కిల్‌లో సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి తిరుమలేష్ మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రంలో ఉన్న అనేక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, యూనివర్సిటీలలో కనీస మౌలిక వసతులు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు కూడా లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఉంటే మరోవైపు ఆన్‌లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ అనే కంపెనీతో టెండర్లు కూడా లేకుండా రూ.50 కోట్లు చెల్లించేలా ఒప్పందాన్ని కుదుర్చుకుందన్నారు. ఈ రూ.50 కోట్లతో డిగ్రీ, పీజీ కాలేజీల్లో ఉన్న అనేక సమసయల్ని పరిష్కరించవచ్చన్నారు. అలాగే నూతన కాలేజీలను కూడా నిర్మించవచ్చన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించకుండా ఎడెక్స్ కంపెనీ ఇచ్చేటువంటి ఆన్‌లైన్ కోర్సుల ద్వారా నైపుణ్యాన్ని అందిస్తాయనడం దుర్మార్గమని వాపోయారు. కరోనా సమయంలో ఆన్‌లైన్ తరగతుల కారణంగా విద్యార్థుల శక్తి, సామర్థ్యాలు పడిపోయాయని ఒకవైపు నివేదికలు చెబుతుండగా మరోవైపు ఆన్‌లైన్ విధానం నైపుణ్యాన్ని అందిస్తుందని ప్రభుత్వాలు ప్రచార ఆర్భాటాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న బైజూస్ ఒప్పదం కారణంగా స్కూల్ ఎడ్యుకేషన్ ఎన్నో దుష్పలితాలను చవిచూస్తోందన్నారు. ఈ చీకటి ఒప్పందం ఎడెక్స్ కంపెనీకి కాసుల వర ్షం కురిపించి పేద బడుగు, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందన్ననరు. వెంటనే ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శివ, ఇస్మాయిల్, మహిళా సెల్ కన్వీనర్ నిఖిత, శ్రావణి, పీరమ్మ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మనోజ్, గిడ్డయ్య, నాయకులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు బాసటగా బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్

– రాజకీయాలకు అతీతంగా ట్రస్ట్ ఏర్పాటు – మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

– లాంఛనంగా ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బీసీ దంపతులు

**బనగానపల్లెరూరల్,మార్చి11,ప్రభాతవార్త:** రెక్కాడితే కాని డొక్కాడని ఎంతో మంది కార్మికులు వివిధ వృత్తులు చేసుకుంటూ వారి జీవనం సాగిస్తుంటారు.ఈ సమయంలో వారికి ఏదైనా ప్రమాదం సంభవించి దురదృష్టవశాత్తూ ఆ ప్రమాదంలో వారు మరణిస్తే వారిని నమ్ముకున్న కుటుంబ సభ్యులు రోడ్డుపడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటనలు చూస్తుంటాం.అలాంటి వారికి ఏదైనా తమ వంతుగా సహాయ సహకారం అందించాలనే ఉద్దేశ్యంతోనే బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్‌ను ఏర్పాటుచేసి వారికి అండగా నిలవాలని తలంపుతో తమ సొంత నిధులు రూ.25లక్షలు వెచ్చించి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఈ కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగానే సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి,ఆయన సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆధ్వర్యంలో బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ కార్మిక బీమా పథకాన్ని స్థానిక తేదేపా నాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పొట్టకూటి కోసం ఏదో ఒక వృత్తి పని చేసుకుంటూ బతుకిడుస్తున్న పరిస్థితుల్లో ఉన్నవారికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి వారు మరణించిన,గాయపడిన వారి కుటుంబాల బాధ వర్ణాతీతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఇందులో ముఖ్యంగా పెద్దదిక్కును కోల్పోయిన వారి పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుందన్నారు..తాను చిన్నప్పటి నుంచి బనగానపల్లెలో కార్మిక సోదరులను చూస్తూ వారు పడే కష్టాలను స్వయంగా చూస్తూ పెరిగానని అలాంటి వారందరి కోసమే ఈ కార్మిక బీమాను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్మిక బీమా గౌండా,పాలిష్ కటింగ్,కార్పెంటర్, పెయింటర్,ఎల క్రిష్టియన్లు పనులు చేసుకునేవారు,ఆటో,ట్యాక్సీ డ్రైవర్లు,ఆటో మొబైల్ మెకానిక్‌లు,టైలర్స్ లాంటి వృత్తి పనులు చేసుకునేవారికి వర్తిస్తుందన్నారు.ఈ పనులు చేసుకునే వృత్తిదారులు ఏదైనా అనుకొని ప్రమాదం జరిగితే వారికి వైద్యం అందించేందుకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.20వేలు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే దురదృష్టవశాత్తూ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.లక్ష పరిహారం వెంటనే అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వృత్తి పని కార్మికులు,తేదేపా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దేశం చూపు జగన్ వైపు

– సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే రోల్‌మోడల్ – ఏఎండి ఇంతియాజ్



**కర్నూలుకలెక్టరేట్, మార్చి11,ప్రభాతవార్త:**
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయని దేశంలోని ప్రతి రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాల వైపు చూస్తున్నాయని కర్నూలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,రిటైర్డ్ కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విలేకరులను పరిచయం చేసుకుంటూ స్థానికుడు అయిన నేను కర్నూలు నియోజకవర్గ సమస్యల పై అవగాహన ఉందని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను కర్నూలు ప్రజలందరికి చేరే విధంగా చేస్తామని మా మామగారైన డాక్టర్ కెఎం ఇస్మాయిల్ ఉసేన్ ఆశయాలను కొనసాగిస్తూ రాజకీయాల్లోకి రావడం జరిగిందని యూ గివ్ బ్యాక్ టూ ది సొసైటీ అనే నినాదంతో సమాజానికి సేవ చేయాలని ఇప ్పటి వరకు ప్రభుత్వ పరమైన వివిధ శాఖల్లో పనిచేసిన అనుభవం ఉండడం వల్ల నియోజకవర్గంలో సమస్యలు ఎక్కడెక్క ఉన్నాయో తెలుసుకుని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలను అర్హులందరికి చేరే విధంగా చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే 4శాతం రిజర్వేషన్‌ను దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి కల్పించడం జరిగిందని ఆ సదుపాయాన్ని అలాగే కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.నాకున్న అనుభవం దృష్ట్యా కర్నూలు నగరం అభివృద్ధికి,సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తానని సమస్యలు ఎదుర్కొంటున్న వాటిని పరిష్కరించి నగర అభివృద్ధికి తోడ్పాడుతానని ఉపాధి కల్పనలో యువతకు మార్గదర్శకాలు చూపిస్తామని పరి శ్రమల ఏర్పాటుకు వారికి కావాల్సిన ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అలాగే మహిళల జీవనోపాధి అభివృద్ధికి అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్రం అమలు చేసే పథకాలను వర్తింపజేస్తూ వారికి బ్యాంకులోన్ సౌకర్యం కేంద్ర ప్రభుత్వం ద్వారా లభించే సబ్సిడీలను మహిళలకు తెలిపి సమాజంలో మహిళా సాధికారత సాధిస్తామని తెలిపారు.అలాగే కర్నూలు నగరంలో పర్యావరణ కాలుష్యం పై చర్యలు తీసుకుంటామని నగరంలో ఉండే ప్రతిఒక్కరు కూడా ఆరోగ్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అందరికి అందుబాటులో ఉంటూ సమాజ సేవ చేస్తానని నాకు ఇంతటి గొప్ప అవకాశాన్ని కలి ్పంచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విధేయుడిగా ఉంటానని తెలిపారు.

## అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారతే లక్ష్యం

– ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**పత్తికొండ,మార్చి 11,ప్రభాతవార్త :** అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారతే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని డిగ్రీ కాలేజీ మైదానంలో వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో భాగంగా మహిళలకు చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సాధికారత పట్ల ఇంత చిత్తశుద్ధి చూపిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే మరొకటి లేదన్నారు. 45-60ఏళ్ల మద్య వయసు గల ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ అక్కచెల్లెమ్మలకు జగనన్న ఓ అన్న,తమ్ముడిగా తోడుగా ఉంటూ వారిని చేయి పట్టుకుని నడిపిస్తూ ఆదాయ మార్గాలను సైతం చూపిస్తూ వైఎస్సార్ చేయూత ద్వారా ఏటా రూ.18750లు సహాయం అందించిన గొప్ప నాయకుడు అన్నారు. మన జగనన్న పత్తికొండ మండలానికి 4150మంది అక్కచెల్లెమ్మలకు రూ.7కోట్ల78లక్షలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు,మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ హుసేన్,ఎంపియం మధుబాబు,ఎంపిటిసి నీలకంఠ,నెట్టెకల్,మండల కన్వీనర్ కారం నాగరాజు,వెలుగు సిబ్బంది శేషప్ప,శ్రీనివాసులు,బుక్‌కీపర్లు బ్రహ్మయ్య,రామాంజనేయులు, రాజు, సర్పంచ్‌లు,నాయకులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే జగనన్న ధ్యేయం

**పత్తికొండ,మార్చి 11,ప్రభాతవార్త :** రైతుల అభివృద్దే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీదేవి అనా ్నరు. సోమవారం మండల పరిధిలోని జూటూరులో రైతుభరోసా, సచివాలయం,సిసిరోడ్లు,చక్రాలలో సచివాలయం,రైతుభరోసా,పందికోనలో సచివాలయం,సిసిరోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. రైతుల కోసం రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలు,వ్యవసాయ పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు. రైతులకు అండగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు. ప్రభుత్వం అందించే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చక్రాల సర్పంచ్ శ్రీరాములు,జూటూరు వైసిపి నాయకులు శేషాద్రిరెడ్డి,పందికోన రవి,కారం నాగరాజు,ఎంపిపి నారాయణదాసు,వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండి హుసేన్,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెండేకల్ ఆర్‌ఎస్‌కు ఎమ్మెల్యే రాక

**తుగ్గలి,మార్చి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంకొండ గ్రామ పంచాయతీలోని పెండేకల్ ఆర్‌ఎస్ గ్రామానికి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయం మండల కన్వీనర్ ఆర్ హనుమంతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సాయంత్రం 3గంటలకు పెండేకల్ ఆర్‌ఎస్ జిల్లా పరిషత్ ఆవరణలో వైఎస్సార్ చేయూత లబ్దిదారుల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. దీంతో మండలంలోని వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,చేయూత లబ్దిదారులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

**హొళగుంద,మార్చి 11,ప్రభాతవార్త :** మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కాళికా ప్రసాద్,అధ్యక్షులుగా డిష్ మంజు,వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్‌సి మంజునాథ్,సెక్రటరీగా కాకి శ్రీరాములు,జాయింట్ సెక్రటరీగా ఎస్‌కెఎస్ గోపాల్‌శెట్టి,ట్రెజరర్‌గా షాలీషబ్బీర్‌తో పాటు ఈసి మెంబర్లుగా అమరేశప్ప,జాంటీ వీరేష్,ఇమామ్ భాష,గాజుల భాష,యూనుస్,సతీష్ మార్వాడి,వెంకన్నశెట్టి,రాము,రామ్మోహన్,రాజ్‌కుమార్,పత్తారిశీను,ముజామిల్, ఇర్ఫాన్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ మెంబర్లుగా ఎన్నికైన వారందరిని శాలువా,పూలమాలతో సత్కరించారు.

## వైకాపా గెలుపే లక్ష్యం..!

– రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందాం..

– వైకాపా జిల్లా అధ్యక్షులు,ఎంపి అభ్యర్థి బివై రామయ్య,ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి

**ఆలూరు,మార్చి 11,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని వైకాపా జిల్లా అధ్యక్షులు,ఎంపి అభ్యర్థి బివై రామయ్య,ఆలూరు వైకాపా ఇంచార్జ విరుపాక్షి,జేసిఎస్ కన్వీనర్ సురేంద్రరెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గంలోని 6మండలాల్లో ఉన్న గ్రామ వాలంటీర్లతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆరు మండలాల నుండి జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు వివిధ హోదాల్లో ఉన్న వైకాపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల సుపరిపాలన స్వర్ణయుగంలా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరికి గడప వద్దకే అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సిఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ వాలంటరీ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు. ప్రతిఒక్క వాలంటరీ సిఎం జగన్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి వైకాపా గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య,లుముంబా,వాల్మీకి రామాంజనేయులు,మండల కన్వీనర్లు చిన్నఈరన్న,షఫీవుల్లా,తపాల శ్రీనివాసులునాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

– సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ

**ఆదోని రూరల్,మార్చి 11,ప్రభాతవార్త :** స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండ గడువులోపు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అర్జీలను గడువులోగ నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ సమస్యలు నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్‌ఎల్‌ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ఆదోని డివిజన్‌లో ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యాలయ పరిపాలనాధికారి శేషయ్య,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, గృహనిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్,ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు,ఆర్టీఓ నాగేంద్ర,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ,ఉప తహశీల్దార్లు వినీత్,కౌసార్ భాను,వలిభాష తదితరులున్నారు.

## ఎన్నికల బాండ్లు వివరాలు తెలియజేయాలి

**ఆలూరు,మార్చి 11,ప్రభాతవార్త :** ఎన్నికల బాండ్ల వివరాలు తెలియజేయాలని సిపిఎం తాలుక నాయకులు కెపి నారాయణస్వామి అన్నారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఎస్‌బిఐల వద్ద ధర్నా నిర్వహించారు. అందులో భాగంగా ఆలూరు ఎస్‌బిఐ వద్ద ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌బిఐకి ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసినా ఆ వివరాలను వెల్లడించడానికి బదులు ఎస్‌బిఐ గడువు ముగుస్తున్న సమయంలో మరో 116రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఒత్తిళ్ల కారణంగానే ఎస్‌బిఐ సహించరాని వైఖరి తీసుకుని వుండవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎలక్టోరల్ బాండ్ సమాచారాన్ని అందించే గడువు ముగియడంతో ఎస్‌బిఐకి వ్యతిరేకంగా ఇప్పటికే సిపిఎం కోర్టు ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసిందని గడువును మూడున్నర నెలలు పొడిగించాలని కోరుతూ బ్యాంకు దాఖలు చేసిన పిటిషన్‌పై నేడు కోర్టు విచారణ చేపట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరన్న,నాగరాజు,వీరేష్,విఠల్,గోపాల్,మైనా,గోవర్ధన్,గౌసియా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ టీడీపీ నాయకులు పట్టెక్రిష్ణను పరామర్శించిన బాలక్రిష్ణయ్య

**కోడుమూరు,మార్చి 11, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం లద్దగిరి గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టె క్రిష్ణ గత మూడు రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పట్టణ టీడీపీ నాయకులు,జిల్లా ఆర్యవైశ్యుల సంఘం ఉపాధ్యక్షుడు లింగం బాలక్రిష్ణయ్య సోమవారం కర్నూలులో ఒక ప్రవైటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న పట్టెక్రిష్ణను బాలక్రిష్ణయ్య పరామర్శించారు. అనంతరం టీడీపీ నాయకులు బాలక్రిష్ణయ్య మాట్లాడుతూ టీడీపీ బలోపేతం కోసం అహర్నిషలు పాటు పడే పట్టె క్రిష్ణ రోడ్డు ప్రమాదానికి గురికావడం బాధాకర విషయమన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో పటెక్రిష్ణ కోడుమూరులో తెలుగు దేశం పార్టీ విజయం కోసం ఎంతో శ్రమించే నాయకులు, వెంటనే కోలుకొని పార్టీ గెలుపుకు ఆయన సేవలు ఎంతో అవసరమన్నారు. ఈయన వెంట కోడుమూరు మండలం చిల్లబండ భాష ఉన్నారు.

## దుర్గా భోగేశ్వరస్వామికి అవబృంద స్నానం

**- ఘనంగా వసంతోత్సవం, పారువేట, గ్రామోత్సవం**

**గడివేముల, మార్చి11, ప్రభాతవార్త ;** మండలంలోని శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు అయిన సోమవారంనాడు ఉత్సవ విగ్రహాలను ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి స్వామివారికి అపబృంద స్నానం (చక్రస్నానం), తిరుమంజనం, నాకబలి కార్యక్రమం నిర్వహించారు. అప బృందం స్నానం కార్యక్రమంలో స్థానిక దుర్గా భోగేశ్వరస్వామి ప్రధాన పుష్కరిణిలో అర్చకులు శ్యామ్‌సుందరశర్మ ఆధ్వర్యంలో భక్తులు, యువకుల నడుమ స్వామి అపబృంద స్నానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే వసంతోత్సవం కార్యక్రమం నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా వసంతోత్సవం కార్యక్రమంలో పాల్గొని రంగులు చల్లుకున్నారు. స్వామివారికి తిరుమంజనం, ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పారువేట, గ్రామోత్సవంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యామ్‌సుందరశర్మ, గిరిధర్‌శర్మల ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత గడిగరేవుల గ్రామంకు ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీ దుర్గాసమేత భోగేశ్వరస్వామి మాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్తిగా ముగిశాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్యసుందర్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ఐసాని సునీల్‌కుమార్‌రెడ్డి, ఆలయ అర్చకులు శ్యామ్‌సుందరశర్మ, గిరిధరశర్మ, ధర్మకర్తలు, సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికమంత్రి చొరవతో ఆలయాలకు పూర్వవైభవం



**బేతంచెర్ల, మార్చి 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాద్‌రెడ్డి చొరవతో మండలంలోని శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి, శ్రీముచ్చట్ల మల్లిఖార్జునస్వామి ఆలయాలతో పాటు పలు ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డిలు అన్నారు. సోమవారం నగర పంచాయితీ పరిధిలోని బుగ్గానిపల్లె వద్ద కొలువైన శ్రీనాగలింగేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణం కోసం గ్రామ ప్రముఖులు శేషఫణిశెట్టి, నగర పంచాయితీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లుతో కలిసి వారు భూమిపూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థికమంత్రి చొరవతో దాదాపు రూ.50 కోట్లతో మద్దిలేటిస్వామి క్షేత్రాన్ని అత్యంత అహ్లాదకరమైన అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అలాగే శ్రీముచ్చట్ల మల్లిఖార్జునస్వామి ఆలయంలోను కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలోని పలు ఆలయాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇలా పలు ఆలయాలను అత్యంత తక్కువ సమయంలోనే అభివృద్ధి చేసిన ఘనత ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌కే దక్కిందని వారన్నారు. ఇందులో భాగంగా బ్రహ్మసుత్ర శివలింగం కలిగిన బుగ్గానిపల్లె నాగలింగేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణం కోసం ఆర్థికమంత్రి రూ.40 లక్షలను మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే పనులు పూర్తిచేసేవిధంగా అధికారులతో, గుత్తేదారులతో ఇప్పటికే మంత్రి సమీక్షించడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని అన్ని రంగాలను అభివృద్ధి చేసిన ఆర్థికమంత్రిని రాబోవు ఎన్నికల్లో మరోమారు ఆశీర్వదించాలని వారు కోరారు. అనంతరం 30 సంవత్సరాలుగా గ్రామంలోని రజకులు వృత్తిని కొనసాగించేందుక ఇబ్బందిగా ఉన్న నీటి సమస్యను తీరుస్తు రూ.5 లక్షలతో నూతనంగా నిర్మించిన దోబిఘాట్‌ను వారు ప్రారంభించండం జరిగింది. అయా కార్యక్రమాల్లో శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ బీరవోలు నాగేశ్వర్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి నుండే లింగవివక్షతను రూపుమాపండి

**-సిడిపిఓ షంషాద్ బేగం**

**బేతంచెర్ల, మార్చి 11, ప్రభాతవార్త:** ప్రతి ఇంటి నుండి పుట్టిన బిడ్డల్లో ఆడ, మగ అనే తేడాలేకుండా చూసినప్పుడే లింగవివక్షత రూపుమారుతుందని సిడిపిఓ షంషాద్ బేగం అన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయం నందు అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పుట్టి నాటి నుండే ఆడపిల్లల పట్ల ప్రతి ఇంట్లో వివక్షత మొదలయి వృద్ధులయ్యేంత వరకు అదేకొనసాగుతూ వస్తుందని దీనిని రూపుమాపడంలో కుటుంబ సభ్యులతో పాటు మహిళలు కీలకపాత్ర వహిస్తేనే ఈవిధానానికి అడ్డుకట్టు పడుతుందని ఆమె అన్నారు. పిల్లలను చదివించే విధానంలోను ఈవివక్షతను రూపుమాపి ఆడపిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దినప్పుడే సమాజం కూడ సమాన అవకాశాలు కల్పించడంతో పాటు పురుషులతో పాటు మహిళలను కూడ సమానులుగా గుర్తిస్తుందని ఆమె అన్నారు. నేటి స్త్రీ పురుషులకు ఏమాత్రం తక్కువ కానున్న రీతిలో అన్నిరంగాల్లో రాణిస్తుందని అయినప్పటికి పలుచోట్ల వివక్షత కొనసాగుతూనే ఉందని దీనిని రూపుమాపేందుకు విజ్ఞులైన ప్రతిఒక్కరు నడుంబిగించాలని ఆమె కోరారు అనంతరం సిడిపిఓతో పాటు సూపర్‌వైజర్లను పూలమాలలతో అంగన్‌వాడీ వర్కర్లు సత్కరించారు. ముందుగా డ్రైవర్స్‌కాలనీలో మహిళా దినోత్సవం సందర్భంగా శేబారాణి, సిఐటియు నాయకులు వేణుగోపాల్ అధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు సిడిపిఓ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అయా కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు తిమ్మమ్మ, పరమేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్లు గుల్జార్‌బి, రమాదేవి, మల్లేశ్వరీ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం వైకాపాకే సాధ్యం

**- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి**

**కోడుమూరు, మార్చి 11, ప్రభాతవార్త :** గ్రామ స్వరాజ్యం కావాలంటే తిరిగి వైకాపా ప్రభుత్వమే రావాలని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీలో నిర్మిం చిన గ్రామ సచివాలయ భవన నిర్మాణ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భాగ్యరత్న, మండల అధ్యక్షురాలు రూతమ్మలు హజరయ్యరు. అనంతరం జరిగిన సమావేశంలో కోట్ల హర్ష మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ పథకాలు ఆంధ్రరాష్ట్రంలో అమలు అవుతున్నాయన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజా సంక్షేమపథకాలన్ని విజయవంతం చేసిన వైకాపా ప్రభుత్వానికే వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా బాసటగా నిల్చి వైకాపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్, కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి ,కోడుమూరు ఎంపిడివో దివ్య,ఈవోఆర్డీ మంజుల,వ్యవసాయ అధికారి రవిప్రకాష్,డాక్టర్ మధన్‌శేఖర్, కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్, కోడుమూరు వైకాపా కన్వీనర్ రమేష్ నాయుడు,వైకాపా నాయకులు క్రిష్ణారెడ్డి, జీతూరి ప్రవీణ్‌కుమార్,ఎంపీటీసీ సభ్యులు మక్బుల్ భాష,శ్రీనివాసులు,కరెంట్ మల్లారెడ్డి,పంచాయితీ వార్డు సభ్యులు హనుమంతు,మాజీ మండల ఉపాధ్యక్షులు నాగార్జున నాయుడు,రాఘవేంద్ర,మాదన్న,బోయ వెంకటేశ్వర్లు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు



**చాగలమర్రి,మార్చి11,ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ మేట్ల మహేశ్వరి,వైసీపీ నాయకుడు బొల్లవరం శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు ఎక్కువకావడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి గ్రామంలో నీటి ఎద్దడి నెలకొందన్నారు.ఈ తరుణంలో ఐదు రోజుల కిందట జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ మేట్ల మహేశ్వరి గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని కొత్త పైప్‌లైన్ మోటార్ బిగించి నీటి సమస్యలను తీర్చాలని ఎంపిపి వీరభద్రుడి దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే స్పందించిన ఎంపిపి లక్ష రూపాయల వ్యయంతో కొత్త మోటార్,పైప్‌లైన్ అమర్చి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నారు.అడిగిన వెంటనే స్పందించిన ఎంపిపికి సర్పంచ్,వైసీపీ నాయకుడు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వెంటనే స్పందించి పనులు చేపడుతున్నారని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరు గంగుల బిజేంద్రారెడ్డికే ఓటువేసి గెలిపించాలని గంగుల బిజేంద్రారెడ్డి రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమాలు,అభివృద్ధి పథకాలు జరుగుతున్నాయని అందువల్ల ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.అలాగే సోమవారం సర ్పంచ్ మోటార్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ విజయం కోసం కలిసికట్టుగా కృషి చేయాలి

**చాగలమర్రి,మార్చి11,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రతిఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక రిక్వెస్ట్ స్టేజి వద్ద యూనిట్,4వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజు ఆధ్వర్యం లో ఏర్పాటు చేస్తున్న సూపర్‌సిక్స్ ఫ్లెక్సీని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాగలమర్రి పట్టణంలోని పలు కాలనీల్లో టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్‌సిక్స్ పథకాలను టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నమన్నా రు.రాబోవు ఎన్నికల్లో ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల భవిష్యత్తు బాగుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొలిమి ఉసేన్‌వలి,కొలిమి షరీఫ్,వార్డు సభ్యులు మౌలాలి,అనిఫ్, నూర్‌బాషా,నాగూర్,జెట్టి బాలుడు,ముల్లా అజీమ్,కరీముల్లా,బారిక్‌చామల్ మాబాషా,వెంకటసుబ్బయ్య,భాస్కర్,ముల్లా రఫి,రఫి,ఖలీల్,గఫార్ తదిదతరులు పాల్గొన్నారు.

## రూ.10లక్షల నిధులతో నూతన సీసీరోడ్డు అభివృద్ధి పనులు

**ఆత్మకూరు మార్చి11,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజలకు వార్డులలో వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా ముందస్తు చొరవతో మున్సిపల్ నిదులతో నూతన సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ పేర్కొన్నారు. పట్టణంలోని 6వ వార్డులో ఇస్లాం పేట, మస్జీదు ఎదురుగా సందులో 115 అడుగుల సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు సీసీ రోడ్డు, డ్రైనేజి, విద్యుత్ దీపాలు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా చొరవతో చేపడుతున్న అభివృద్ధి పనులను ముమ్మరంగా కొనసాగించడం జరిగిందన్నారు. వేసవి కాలంలో పట్టణ ప్రజలకు దాహార్తీని తీర్చేందుకు మున్సిపల్ కౌన్సిలర్ల బృందం ప్రత్యేక పర్యటన కొనసాగిస్తుందని వివరించారు. త్వరలోనే ప్రజా సమస్యలపై పట్టణంలోని 24 వార్డులలో పర్యవేక్షణ కొనసాగించే విదంగా మున్సిపల్ అధికారులు, కౌని ్సలర్లు ముందుకు వెళ్తామని వివరించారు. ఇంజనీరింగ్ విభాగం ఏఈ సాహిద్, వర్క్ఇన్‌స్పెక్టర్, 6వ వార్డు ఇంచార్జీ అహ్మద్ రసూల్, వైసిపి నాయకులు తిమోతి, కుదుష్, శాలిపైల్వాన్, రఫిక్, షఫివుల్లా, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులంతా ఐకమత్యంతో ఉండాలి



**హొళగుంద,మార్చి 11,ప్రభాతవార్త :** వ్యాపారస్తులంతా ఐకమత్యంతో ఉండాలని హొళగుంద మర్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాళికా ప్రసాద్,అధ్యక్షులు పరమేశ్వరప్ప, ఉపాధ్యక్షులు మంజునాథ్,కోశాధికారి షబ్బీర్,ఈసి సభ్యులు యూనుస్‌లు అన్నారు. సోమవారం హొళగుందలోని వాల్మీకి సర్కిల్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ హొళగుందలోని ప్రతిఒక్క వ్యాపారి ఐకమత్యంతో కలిసి మెలసి వ్యాపారం చేసుకోవాలన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన ఒకే మాటపై ఉండి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. స్థానికులే ముద్దు ఇతరులు వద్దన్నారు. ఉన్న వ్యాపారస్తులకే సరిగా వ్యాపారం కావడం లేదని కావున ఇతరులను రానివ్వకూడదన్నారు. ప్రస్తుతం రాజస్థాన్ వారు ఇక్కడ వ్యాపారం కొనసాగిస్తున్నారని ప్రస్తుతం ఉన్నవారు చాలని తిరిగి కొత్తవారికి అవకాశం ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,ఎంపిపి తనయుడు ఈసా,సిద్దార్థగౌడ్,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,ఏఎస్ఐ శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌శెట్టి,ఇర్ఫాన్,నవీన్,ఇలియాస్,ముజమ్మిల్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతుంబళంలో పారిశుద్ధ్య పనులు



**పెద్దకడుబూరు,మార్చి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నతుంబళం పంచాయతీ మజార గ్రామమైన బాపురంలో జరిగే గంగాభవాణి రథోత్సవం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ ఉండేందుకు సర్పంచ్ బసమ్మ,టిడిపి నేతలు వీరేష్‌గౌడ్, డీలర్ నరసింహులు,శివల ఆద్వర్యంలో సోమవారం రెండు గ్రామాల్లోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పూడికను జెసిబితో తీయించి ట్రాక్టర్లతో గ్రామం బయటకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా బాపురంలో గంగాభవాణి రథోత్సవ వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు వస్తారని భక్తులకు అసౌకర్యం కలుగకుండ ఉండేందుకు చిన్నతుంబళం,బాపురం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయించడం జరిగిందన్నారు. అలాగే తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది తదితరులున్నారు.

## రేగడగూడూరులో మంచి నీటి సమస్య పరిష్కారం



**వెలుగోడు,మార్చి 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేగడగూడూరు గ్రామంలో రూ.18 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన నీటి పైపులైన్‌ను నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్నో ఏళ్ళుగా నీటి సమస్య ఉండడంతో ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం అయిందని స్థానికులు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటిని వృదా చేయకుండా పొదుపుతో వాడుకోవాలని, ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని యం.పి.ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకిల్‌కు ఓటు వేసి అత్యదిక మెజారిటితో గెలిపించాలి

**ప్యాపిలి మార్చి11(ప్రభాతవార్త):** రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓట్లువేసి తమను అత్యధిక మెజారిటితో ఎమ్మెల్యేగా గెలిపించాలని టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశరెడ్డి కోరారు. మండల కేంద్రమైన ప్యాపిలిలో సోమవారం టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పట్టణంలో బాబు ష్యూరిటి..భవిష్యత్తుకు గ్యారంటి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ది టిడిపితోనే సాధ్యమని, రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. గతంలో చేసిన అభివృద్ధి పనులకు రంగులు పూసి పేర్లు మార్చి శిలాఫలకాలు ఏర్పాటు చేయడం అభివృద్ధి కాదని, కోట్ల, కెయి కుటుంబాల పాలనలో వేసిన రోడ్లను వెడల్పు చేసి అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం బుగ్గనకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రజలు ఉపాధి కల్పించడమే నిజమైన అభివృద్ధి అని గుర్తు చేశారు. ప్యాపిలి మండలంలోని గ్రామాలలో ప్రజలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళుతుంటే ఆర్థికశాఖ మంత్రి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపిస్తే సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి చూపిస్తామని స్పష్టం చేశారు.

**టిడిపిలో చేరిన వైకాపా నాయకులు:** మండలంలోని కలుచట్ల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు బత్తుల రమేష్‌రెడ్డి ఆద్వర్యంలో వంద కుటుంబాలు సోమవారం టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన వారికి కోట్ల కండువాలు కప్పి టిడిపిలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ టిడిపిలో చేరిన వారందరికి తగిన ప్రాధాన్యత ఇస్తామని, రానున్న ఎన్నికలలో టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత కోట్ల రాఘవేంద్రరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర రావుయాదవ్, టి.శ్రీనివాసులు, మాజీ ఎమ్పీపి గండికోట రామసుబ్బయ్య, గోల్ల రామ్మోహన్, ఖాజాపీరా, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటి - తెలుగు యువత నాయకులు సతీష్

**ఆత్మకూరు మార్చి11,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాబోయో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటి అడుగులు వేసే విదంగా తెలుగు దేశం ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని తోటగేరిలో తెలుగు యువత నాయకులు సతీష్‌బాబు, రాంమూర్తి, కమతం సుబ్బయ్య, నాగకృష్ణయ్య, శ్రీనివాసులు, ఉదయ్‌ల ఆధ్వర యంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటి అనే కార్యక్రమంను ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. త్వరలో జరగబోయో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలపించి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏగా బుడ్డా రాజశేఖరరెడ్డిని గెలిపించుకునేందుకు తెలుగు తమ్ములు ముందుండాలని వివరించారు. రాబోయో భవిష్యత్‌కు బాటలు వేయాలంటే తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పివి.రావు మాలమహనాడు తాలుక నూతన కమిటి ఎన్నిక



**ఆత్మకూరు మార్చి11,ప్రభాతవార్త:** దళితుల అభ్యున్నతికి పాటుపడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో పాత కమిటి సమయపాలన పూర్తి కావడంతో ఆ కమిటిని రద్దు చేస్తూ పివి.రావు మాలమహనాడు తాలుక నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని మాలమహనాడు రాష్ట్ర నాయకులు మల్లే ఏలిషా, నందికొట్కూరు నియోజకవర్గం అధ్యక్షులు రాష్ట్ర నాయకులు ప్రాతకోట రమేష్‌లు సోమవారం పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో తాలుక కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెరుమళ్ళ చింతలయ్య, గౌరవ సలహా ఉపాధ్యాక్షులుగా సగినెల రవికుమార్, పెరుమళ్ళ చెన్నకేశవులు, చెన్నయ్య, బీమార్జున, నల్లమల అబ్రహం, కేశవులు, ప్రధాన కార్యదర్శిలు ప్రాతకోట బాస్కర్, గనముల మల్లయ్య, సహాయ కార్యదర్శిలు నక్క సంపత్, చిమ్మె చంద్రశేఖర్, కర్నయ్య, మురహరి జయరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుగులూరి రాజాగోపాల్, బందెల నాగన్న, ఎం.జయన్న, పాలమర్రి కేశాలుతో పాటు కార్యవర్గ సభ్యులుగా వరమయ్య, శేషన్న, శ్రీశైలం మండలం నుంచి ఏకుల జనార్దన్, దారాల కాంతరావులను మాలమహనాడు తాలుక కమిటిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నేటి నుంచి శ్రీశైలం నియోజకవర్గంలో మాలమహనాడు ఆధ్వర్యంలో దళితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మల్లే ఏలిషా తెలిపారు. గతంలో ఉన్న మాలమహనాడు కమిటిని రద్దు చేస్తూ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందని వివరించారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**ఆళ్లగడ్డ, మార్చి 11, ప్రభాతవార్త:** రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కేంద్ర కాటన్‌బోర్డు సభ్యులు టిడిపి తాలూక యువ నాయకులు సిపి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక సత్రం వీధిలోని తమ స్వగృహంలో వాసు జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేసి ఆసుపత్రలో ఉన్న ఎంతోమందికి సహాయపడే సేవచేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి జ్యూస్, పండ్లు అందించారు. ఈకార్యక్రమంలో డా.రాజగోపాల్‌రెడ్డి, బద్రి సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొని వ్యక్తి మృతి

**ఆలూరు,మార్చి 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మణేకుర్తి గ్రామ సమీపంలో సోమవారం ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఒకరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆలూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం హొస్పేటకు చెందిన మహమ్మద్ సిద్ధిఖ్ ఆదోని వైపు వెళ్తుండగా గోనెగండ్ల మండలం రాళ్లదొడ్డి గ్రామానికి చెందిన మల్లికార్జున,షఫీలు ఆలూరు వైపు వస్తుండగా అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ముగ్గురు చెల్లాచెదురై కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో మహమ్మద్ సిద్ధిఖ్(26)తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరిస్తాం

**కర్నూలు మున్సిపల్, మార్చి 11, ప్రభాతవార్త:** జగనన్నకు చెబుదాం స్పందనకు వచ్చే అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందని కర్నూలు నగర పాలక అదనపు కమిషనరు పివి రామలింగేశ్వర్ పేర్కొన్నారు. కర్నూలు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజాసమస్యల పరిష్కారవేదికలో కొన్ని వినతులు షేక్ రేష్మా బేగం అనువారు హెచ్ఎఫ్ఏ క్యాటగిరి-2 కింద స్థిర నివాసం కల్పించాలని కోరారు. జమీర్ అహమ్మద్ మరియు ఇతరులు మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీవారు నీటి విడుదల సమయాన్ని మార్చాలని కోరారు. ఆర్‌వి ప్రసాద్ మారుతినగర్ కర్నూలు వారు కాలువలు, మరియు రోడ్డు వేయాలని కోరారు. కాశపోగు ప్రసాద్ మరియు ఇతరులు 45వ వార్డు నందు ఇండ్ల ముందు మురికికాల్వ నిండిపోయిందని కాల్వకు ఫిల్టర్ బెడ్, వాటర్ వచ్చునట్లు చేసి కాల్వను శుభ్రం చేయించాలని కోరారు. ఎన్ పార్వతి మరియు ఇతరులు నాగేంద్రనగర్‌లోని నీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఎం వెంకటనాగిరెడ్డి ఇతరులు 19వ వార్డు రెవిన్యూ కాలనీ నందు పైపులైన్లను మార్చాలని కోరారు. ఎం శ్రీనివాసులు నంద్యాల రోడ్డు నుండి అమ్మ హాస్పటల్ సైన్స్ పార్కువరకు తదితర ప్రాంతాల యందు రోడ్డు గుంతలు పూడ్చాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ వేణుగోపాల్, ఇంచార్జ్ డిప్యూటి సిటి ప్లానర్ సంధ్య, మేనేజరు చిన్నరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో 1352 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మార్చి 11, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు ఎస్ ఎన్ వి గురువయ్యశెట్టి, సునీతలు తెలిపారు. కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల్లో పరీక్షల్లో 1352 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెండవ సంవత్సరం పరీక్షల్లో కర్నూలు జిల్లాలో 19,145 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 18,480 విద్యార్థులు హాజరయ్యారు. 665 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో 10314 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవగా 9627 మంది విద్యార్థులు హాజరయ్యారు. 687 మంది గైర్హాజరయ్యారు. మాస్‌కాపీయింగ్‌కు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడంతో ఎలాంటి కాపీలు జరగలేదు. సిటింగ్‌స్క్వాడ్, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు శంకర్‌నాయక్, రామన్, హరేంద్ర ప్రసాద్, అధికారులు, సిసి కెమెరాల ద్వారా పరీక్షా సెంటర్లలో విద్యార్థులు పరీక్షలు రాసే విధానాన్ని పరిశీలించారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోండి-సిఐ జయచంద్ర

**కోవెలకుంట్ల,మార్చి 11,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావంణంలో జరుపుకోవాలని సిఐ జయచంద్ర యస్ఐ వరప్రసాదు కోరారు.రాబోవు ఎన్నికలను దృష్టిఓల ఉంచుకుని సోమవారము సాయంత్రము పట్టణంలో కేంద్ర బలగాలతో కవాత నిర్వహించారు. ఈసందర్భముగా సిఐ జయచంద్ర మాట్లాడుతూ మీ ఓటును మీరు స్వేచ్ఛగా ఎలాంటి ఘర్షలు పడకుండా వేసుకోవాలని కోరారు. అందుకు మేము మీకు సహకారము అందిస్తామని చెప్పారు.పట్టణంలో ఇందిరమ్మకాలనీ, ముదిగేడు రస్తా రంగరాజుపేట, సంతపేట, యల్‌యంకాంపొండు బిజినవేములు గ్రామం, ఫ్యాక్షన్ గ్రామమైన కంపమల్ల గ్రామంలో 100మంది కవాత్ నిర్వహించారు. మీ ఓటును స్వేచ్ఛగా వేయించడానికి పోలీసులుశ్రమిస్తారని చెప్పారు.

## గ్రామీణాభివృద్ధే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం..

**భూంపల్లి/బెలగల్/కోసిగి, మార్చి 11, ప్రభాతవార్త :** గ్రామీణ అభివృద్ధే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న సచివాలయాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి అన్నారు.. సోమవారం కోసిగి మండలంలోని పలు అభివృద్ధి పనులను మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి సీతారామిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.. మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఆయన మండలంలో నాయకులతో కలసి పర్యటించారు.. ఈ సందర్భంగా పెద్దభూంపల్లిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, దొడ్డి బెళగల్‌లో రైతు భరోసా కేంద్రం వైఎస్సార్ హెల్త్ క్లినిక్, అలాగే గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించారు.. అనంతరం పల్లెపాడు గ్రామంలో నూతనంగా నిరి ్మంచిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను, సాతనూరు నందు రైతుభరోసా కేంద్రంతో పాటు హెల్త్ క్లీనిక్‌లను ప్రారంభించారు.. అంతేకాక మండల కేంద్రమైన కోసిగిలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రంధాలయం భవనంను, నాబార్డు నిధులు రూ2.14 కోట్లతో బాలుర ఉన్నత పాఠశాలలోని 10 అదనపు గదులను తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులైన సీతారామిరెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని అమలు పరిచిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అని, గ్రామీణ అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి మెరుగుపడుతుందని తెలిపారు.. గతంలో ఏ ప్రభుత్వం కూడా పేద ప్రజల అవసరాల కోసం ఇంతలా కృషి చేయలేదని, అభివృద్ధిని కాంక్షించలేదని, మాయమాటలు బూటకపు మాటలు చెప్పి కాలం గడిపేసారని, కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి పేద ప్రజల జీవన నైపుణ్యం మెరుగుపడేలా కృషి చేస్తున్నారన్నారు..అందుకే 2024లో కూడా జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అవుతాడన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్, మండల అధికారుల, మండల స్థాయి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధు లు, బూత్ కన్వీనర్లు, సచివాలయాల సిబ్బంది, హెల్త్ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు..

## ఎడెక్స్ కంపెనీతో ఒప్పందాన్ని రద్దుచేయాలి-పిడిఎస్‌యు

**కర్నూలు విద్య, మార్చి 11, ప్రభాతవార్త:** ఎడెక్స్ కంపెనీతో ఒప్పందాన్ని రద్దుచేయాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రంలో ఉన్న అనేక ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో యూనివర్శిటిల్లో కనీస మౌలిక వసతులు లెక్చరర్‌లు, ప్రొఫెసర్లు కూడ లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే మరోవైపు అన్‌లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ కంపెనీతో టెండర్లు కూడ లేకుండా రూ.50 కోట్లు చెల్లించేలా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ రూ.50 కోట్లతో డిగ్రీ, పిజి కళాశాలల్లో ఉన్న అనేక సమస్యలు పరిష్కరించవచ్చు. అలాగే నూతన కళాశాలలను కూడ నిర్మించవచ్చు ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న మౌలిక సమస్యలు పరిష్కరించకుండా ఎడెక్స్ కంపెనీ ఇచ్చేటువంటి అన్‌లైన్ కోర్సుల ద్వారా నైపుణ్యాన్ని అందిస్తాయనడం దుర్మార్గం. అన్‌లైన్ విద్యపేరుతో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయుల పోస్టుల నియామకాల మాటను గాలికొదిలేసింది.దీంతో ప్రత్యక్ష బోధనకరువై అన్‌లైన్ పాఠాలు అర్థం కాక, పరికరాలు పనిచేయక విద్యార్థులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఏకపక్షంగా తీసుకున్న ఈచీకటి ఒప్పందాన్ని ఎడెక్స్ కమిటీకి కాసుల వర్షం కురిపించి పేద, బడుగు, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందన్నారు.

